నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం, తెలంగాణ
4 ఆగస్టు 2025

గులాబీ గూటికి కాంగ్రెస్ కార్యకర్తలు

కొడంగల్, ఆగష్టు,03 (నినాదం): బొంరాస్ పేట్ మండలంలోని మెట్లకుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు 20 మంది గులాబీ కండువా కప్పుకున్నారు.కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు.స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మొత్తంలో బిఆర్ ఎస్ పార్టీ బలపరిచే అభ్యర్థులను గెలుపించుకునేందుకు అందరూ సమన్వయం తో కలిసి కట్టుగా పనిచేయాలని బిఆర్ ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తల కు సూచించారు.బిఆర్ ఎస్ లో చేరిన వారిలో సీనియర్ నాయకుడు రమణారెడ్డి,చంద్రయ్య, నందం, మేడిపల్లి వెంకటమ్మ, రవి, హన్మయ్య, తదితరులు ఉన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోట్ల యాదగిరి, నాయకులు మహేందర్ రెడ్డి, శేరి నారాయణరెడ్డి, దేశ్యానాయక్, గుండుగారి తిరుపతయ్య, కోట్ల మహిపాల్, బండశ్రీనివాస్, రవిగౌడ్, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్.

మల్హర్ ఆగష్టు 03(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలంలోని పెద్దతుండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు బండ రాజ్ కుమార్ –లత శ్రీ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు శ్రీ పుట్ట మధుకర్, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోనె శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్,నాయకులు అజ్మీరా బాలాజీ, జక్కుల లక్ష్మణ్, నారా సమ్మయ్య, మందపల్లి శ్రీధర్, నారా రవి, అజ్మీరా దేవేందర్, రత్నాకర్, ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

భూతగాదాలతో వృద్ధుడి దారుణ హత్య

మల్లాపూర్, ఆగస్టు 03 (నినాదం): భూతగాదాలతో వృద్ధుడిని హత్య చేసిన సంఘటన మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. మల్లాపూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం వేంపల్లి గ్రామానికి చెందిన సకినపెల్లి కాశిం కు ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా ఇంటి పక్కన ఉన్న భూమికి సంబంధించి అదే గ్రామానికి చెందిన నానం చిన్న హన్మండ్లు, నానం రాకేష్ కుటుంబంతో భూతగాదాలు ఉన్నాయని తెలిపారు. శనివారం రాత్రి కాశిం పెద్ద కుమారుడు లక్ష్మణ్ పద్ద భోజనం చేసి నిద్రించుటకు ఇంటికి వెళ్తుండగా మార్గం మధ్యలో నానం చిన్న హనుమండ్లు, నానం రాకేష్ కర్రలతో మొహం భాగంలో దాడి చేశారని అన్నారు. కాశిం మొహానికి బలమైన గాయాలు కావడంతో రక్తస్రావం అధికమై అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న మెట్ పల్లి డీఎస్పీ రాములు, సీఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్సై రాజు పోలీసు సిబ్బందితో ఘటనస్థలనికి వెళ్లి విచారణ చేపట్టామన్నారు. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

బి ఎస్ పి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి
నియోజకవర్గ ఇన్చార్జి బోయిని బాబు

భీమదేవరపల్లి ఆగస్టు 3 (నినాదం న్యూస్): ఆగస్టు 5న సిద్దిపేటలో జరగనున్న బహుజన సమాజ్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ బోయిని బాబు పిలుపునిచ్చారు.ఆదివారం రోజు హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మండల పార్టీ అధ్యక్షులతో మాట్లాడుతూ, సిద్దిపేటలో జరగనున్న ఈ సమావేశానికి పార్టీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అంతర్ సింగ్ రావు పాల్గొననున్నట్లు తెలిపారు. పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షుడు బుసుమల్ల రాజు, ఎల్కతుర్తి అధ్యక్షుడు దాట్ల నరేష్ వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ తల్లి ఆలయ ద్వారబంధాల ప్రతిష్టాపన

జిన్నారం ఆగష్టు 3 (నినాదం): గుమ్మడిదల మండలంలోని అనంతారం గ్రామం ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఆలయానికి ద్వారబంధాలు గడప ఏర్పాటు కార్యక్రమం గుమ్మడిదల మాజీ సర్పంచ్ చిమ్ముల లలిత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సహాయంతో చేపట్టారు. ఆలయ నిర్మాణానికి ఆయన అందిస్తున్న సహాయాన్ని గ్రామస్థులు, కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ జడ్పిటిసి కుమార్ గౌడ్,మాజీ సర్పంచ్ దీపా నరేందర్ రెడ్డి, కొమ్ము కిష్టయ్య, గ్రామ పెద్దలు సురేష్,లక్ష్మణ్, యాదిరెడ్డి, గోపాల్, రమణ,మహేష్ యాదవ్,భాస్కర్ గౌడ్, సాయి గౌడ్, యాదయ్య ,శ్రీకాంత్ ,ప్రభాకర్, ప్రవీణ్, అశోక్, బాల్ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

పిఏసి చైర్మన్ గాంధీని కలిసిన ఎన్ఏటిఎస్ నూతన అధ్యక్షుడు మందడి శ్రీహరి

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నిన్నాదం న్యూస్) : నార్త్ అమెరికా తెలుగు సొసైటీ నూతన అధ్యక్షుడు మందడి శ్రీహరి ఆదివారం కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వారి నివాసంలో కలిశారు. కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ సభ్యులతో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ సభ్యులు అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, చాపరాల శ్రీనివాస్ దాసు, నాగభూషణం, తాళ్లూరు చంద్రమౌళి, పాండురంగారావు, ప్రసాద్, కిలారు మనోహర్, కోనేరు ప్రసాద్, సైదేశ్వర్ రావు, రాధాకృష్ణ, తిలక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఏదులాపురం ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

ఖమ్మం, ఆగస్టు 03(నినాదం):
. మున్సిపాలిటీ ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్ల వెల్ఫేర్ సంఘం అధ్యక్షులు ఎస్ విజయ్ మాట్లాడుతూ ఏధిలాపురం మున్సిపాలిటీలో ప్రజలు అనేక సమస్యలకు గురి అవుతున్నారు కనీస మౌలిక సదుపాయాలు అయిన సిసి రోడ్లు డ్రైనేజీ వీధి దీపాలు మిషన్ భగీరథ రైతు బజారు గ్రంథాలయం మినీ స్టేడియం వాకింగ్ ట్రాక్ మక్కా పురుగుల నిర్మూలన మొదలగు సమస్యలను ఈ సమావేశం నందు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఎర్రమల శ్రీనివాసరావు సంఘ కార్యదర్శి మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ సమస్యలను ఏకరవు పెట్టారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘ అధ్యక్షులు తెలంగాణ జేఏసీ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వివక్షతకు గురి అయి అభివృద్ధికి నోచుకోని ఖమ్మం రూరల్ మండలంలోని కొన్ని గ్రామాలను ఏదులాపురం పరిధిలోని 50 వెంచర్లను కలుపుతూ ఏదులాపురం మున్సిపాలిటీగా ఏర్పరిచిన రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ మున్సిపాలిటీని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రస్తుత పాలకులపై ఉంది అని గుర్తు చేశారు. ఆర్డిఐ కమిషనర్ పిపి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు కనీస అవసరాలు కోరుకుంటున్నారు అందించాల్సిన బాధ్యత పాలకులది ప్రభుత్వాలది అని అవి సాధించుట కొరకు ప్రజానీకం ఉద్యోగస్తులు పోరాటాల ద్వారానే సాధించుకోవాలి అని కోరినారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ నేను పాలేరు నియోజకవర్గం నకు చెందిన వాడిని ఈ సంఘానికి ఎటువంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉంటాను మీరు ఎల్లప్పుడూ నా దగ్గరికి రావచ్చు అని చెప్పారు మక్కా పురుగుల నిర్మూలన తప్పకుండా చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఏదులాపురాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మంత్రి పెట్టుకొని ఎదులపురాని మున్సిపాలిటీగా మార్చి దేశంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయుటకు ప్రణాళికలు రచించారు అవి పూర్తి చేస్తారు అని హామీ ఇచ్చారు....
. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు , ఉద్యోగ సంఘం జేఏసీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు గుంటపల్లి శ్రీనివాస్ కష్టాల సత్యనారాయణ అధ్యక్షులు కార్యదర్శులు వర్క పుల్లయ్య రవికుమార్, మోదుగు వేలాద్రి, గౌరవ అధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వర్లు అసోసియేట్ అధ్యక్షులు బి శోభన్ జమ్మి జయపాల్, కిషన్ నాయక్ దరావత్ రాములు ఎన్.శంకర్ కోశాధికారి గందసరి మల్లయ్య ఆర్గనైజింగ్ కార్యదర్శి వై దేవయ్య ప్రచార కార్యదర్శి పేరుమాలపల్లి శ్రీనివాసులు మహిళా కార్యదర్శి డి నాగమణి రాణి శ్రీదేవి ఉపాధ్యక్షులు కార్యదర్శులు టి వెంగళరావు మద్ది పుల్లయ్య గుండ మధుకర్ రెడ్డి తెగుళ్ల శ్రీనివాస్ గుంటి మల్లికార్జున్ జి వీరన్న వై సాయిబాబా, కిషన్ నాయక్ రాముడు నాయక్ సుంకర శ్రీనివాస్ మొదలుగువారు పాల్గొన్నారు

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

మంగపేట , ఆగస్టు 3 (నినాదం) : స్నేహితుల దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఉన్న యువకులు, ప్రజలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని చిన్న పెద్ద అందరు ఒకరికొకరు చేతులకు కంకణాలనుకట్టుకొని తమ స్నేహం కలకాలం వర్ధిల్లాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

జర్నలిస్టులకు సిపిఐ అండ..

సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్

ఖమ్మం ఆగస్టు 3: (నినాదం) జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు చేసే పోరాటాలకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అన్నారు. ఇటీవల ఖమ్మం లో జరిగిన సీపీఐ పార్టీ 23వ మహా సభలో ఖమ్మం జిల్లా కార్యదర్శి గా దండి సురేష్ ను అ పార్టీ ఏకగ్రీవంగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీలోని తన స్వగృహంలో సురేష్ దంపతులను టియూ డబ్ల్యూయుజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ల ఆధ్వర్యంలో జిల్లా కమిటీ తరపున దండి సురేష్ దంపతులకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి ఘనంగా సన్మాంచి సన్మానించారు. జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ....గత నాలుగు దాశబ్దాల కాలంగా నమ్మిన పార్టీ సిద్ధాంతలకు అనుగుణంగా పని చేసిన దండి సురేష్ కు జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.జర్నలిస్టులు,బడుగు, బలహీన వర్గాల అపరిష్కృత ప్రజాసమస్యలపై పోరాటలకు అండగా నీలవాలని ఆదినారాయణ కోరారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ... నిబద్ధతో పని చేసిన తనకు జిల్లా కార్యదర్శి బాధ్యతలను పార్టీ అధిష్టానం అప్పగించడం గర్వకారణం గా ఉందన్నారు.ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు. జర్నలిస్టుల సమస్యలపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, 6టీవీ స్టాపర్ కలువకొలను హరీష్,, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యాలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కిగోవర్ధన్ (గోపి) సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సాయి, పాశం వేంకటేశ్వర్లు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా అక్కిరం నాయక్: లంబాడి హక్కుల పోరాట సమితి

మల్హర్ ఆగష్టు 03(నినాదం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రం ఆడువాలపల్లి గ్రామములో భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా హాట్కార్ అక్కిరామ్ నాయక్, అజ్మీర సమ్మయ్య నాయక్, ను మలహార్ రావు మండల అధ్యక్షునిగా నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ అందించారు. మలహార్ మండలంలోని ఆడువాలపల్లి గ్రామానికి చెందిన అక్కిరామ్ సంవత్సరాలుగా లంబాడి హక్కుల పోరాట సమితి ఉద్యమంలో జాతి కోసం నిరంతరం కృషి చేస్తూ ఎన్నో పోరాటాలలో పాల్గొన్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షులు కు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ కు జిల్లా అధ్యక్షులు ముకులోత్ శ్రీనివాస్ కు జాతీయ నాయకులకు ధన్యవాదాలు.

మండలంలో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

కమలాపూర్ ఆగష్టు 3 (నినాదం) మండల కేంద్రం తో పాటుగా కొత్తపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇండ్లకు కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ ముగ్గులు పోసి ప్రారంభించారు.పలువురు లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించారు. నిర్మాణంలో ఉన్న పలు ఇండ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడత బిల్లులు లబ్దిదారుల ఖాతాలో జమ అవుతున్నాయనితెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించని వారు ఎవరైనా ఉంటే వారు వెంటనే ప్రారంభించి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్మాణ విషయంలో కానీ బిల్లుల చెల్లింపు విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఉన్నట్లయితే వాటిని పరిస్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గూడెపు మొగిలయ్య, మాజీ ఉపసర్పంచ్ మౌటం రమేష్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు, కంభంపాటి ప్రసాద్, కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటికంటి రమేష్, గుంటుక వేంకటేశ్వర్లు,పలువురు లబ్దిదారులు,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

చేవెళ్ల ఆగష్టు 03(నినాదం): ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చేవెళ్ల నియోజవర్గం ఇన్చార్జి పామేన బీమ్ భరత్ అన్నారు. ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం నాగర్ గూడ వద్ద శ్రీ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యయ అతిథిగా చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామేన భీమ్ పాల్గొన్నారు. అనంతరం కట్ చేసి హాస్పిటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు పెరిగిన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టీ పి సీ సి కార్యదర్శులు రామ్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య నర్సింలు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి సేవలాల్ చేవెళ్ళ అసెంబ్లీ ప్రెసిడెంట్ తొంట రామ్ చందర్, బందయ్య చలం పంతులు బాస నరసింహులు కృష్ణ తల మాణిక్యం గౌడ్ బాల్రాజ్ ఈదుల సుధాకర్ గౌడ్ బందయ్య తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ మహా పాదయాత్ర

జిన్నారం ఆగష్టు 3 (నినాదం): విశ్వశాంతి కోసం వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణంలోని ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం వరకు నిర్వహించ తలపెట్టిన 18వ మహా పాదయాత్రను ఆదివారం ఉదయం పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. 18 సంవత్సరాలుగా ప్రతి ఏటా పాదయాత్ర నిర్వహించడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు.హాజరైన రామచంద్రపురం కార్పొరేటర్ పుష్పా నగేష్, లింగాయత్ సమాజం ప్రతినిధులు.

సంస్కృతికి ప్రతీక బోనాలు ఎమ్మెల్యే జిఎంఆర్

బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శ్రావణ మాసం పురస్కరించుకొని భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో గల పోచమ్మ మరియు ఎల్లమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఐలేష్, నర్సింహ, రవీందర్ రెడ్డి, సామ్యూల్ వినయ్, తదితరులు పాల్గొన్నారు.

వీరశైవ లింగాయత్ పాదయాత్రలో కాటా

జిన్నారం ఆగష్టు 3 (నినాదం) శ్రావణ మాసం పురస్కరించుకొని, పటాన్చెరు పట్టణంలోని జెపి కాలనీ శ్రీ ఉమామహేశ్వర దేవాలయం నుండి బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయం వరకు వీరశైవ లింగాయత్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ మహా పాదయాత్ర ఘనంగా ప్రారంభమైంది. ఈ పాదయాత్రలో భాగంగా పటాన్చెరు పోలీస్ స్టేషన్ వద్ద పాదయాత్ర బృందాన్ని ఆత్మీయంగా కలిసి, పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ పాదయాత్రలో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికత మరియు సమాజ సేవకు మార్గదర్శకంగా నిలిచే ఈ పాదయాత్రలో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన కాటా శ్రీనివాస్ గౌడ్

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అఖిల భారత జాతీయ ఓబీసీ 10వ మహాసభ ఈ నెల ఆగస్టు 7, 2025 న గోవాలోని శ్యాంప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించనున్నారు.
ఈ మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., ఓబీసీల హక్కుల పరిరక్షణకు ఇలాంటి కార్యక్రమాలు అవగాహన కలిగించే వేదికలుగా నిలుస్తాయన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

సోమవారం, తెలంగాణ
4 ఆగస్టు 2025

మహిళల పథకాలను వెంటనే అమలు చేయాలని పాలంలో సిపిఐ నిరసన

మిర్యాలగూడ ఆగస్టు 3 (నినాదం) కేంద్ర ప్రభుత్వం ఒక వైపు నిత్యావసరాల ధరలు పెంచుకుంటూ పోతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలు అమలు చేయకపోవడం వల్ల పేదలు పేదలుగానే ఉంటున్నారని దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం దామరచర్ల మండలంలోని కొండ్రపోల్ గ్రామ మహిళ రైతు కూలీలతో కలిసి కేంద్ర ప్రభుత్వం నిత్యవసరాల దరలు తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలని పాలంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో మతం పేరు చెప్పుకుని మూడోసారి అధికారంలో వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాదులను పెంచి పోషిస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలోనే 80 శాతం పైన ఉన్న పేద బడుగు బలహీన వర్గాలను వారి సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని సిపిఐ కార్యదర్శి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఏది ఏమైనా వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి తీరాలని లేని పక్షంలో సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను సమీకరించి భారీ ఉద్యమాలకు శ్రీకారం చుడ్తామని ఉదయ్ కుమార్ హెచ్చరించారు. ఆత్మీయ భరోసా మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేసి పేదల ఖాతాలో డబ్బులు జమ చేయాలని సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ధనావత్ బుజ్జి లలిత మంగ్లీ జూబ్లీ తమిళి రాణి సుధా సావిత్రి నాగమ్మ రాములమ్మ నాగమణి మమత ఉన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

చింతపల్లి, ఆగస్టు 3 (నినాదం) అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో మహిళలు ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఒకచోట చేరి శ్రావణమాసం పూజలు నిర్వహించడంతోపాటు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

కమలాపూర్ ఆగస్టు 3 (నినాదం) మండల కేంద్రానికి చెందిన కొలిపాక రవీందర్ (65) అనే వృద్ధుడు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 27న రవీందర్ టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనంపై వాటర్ ప్లాంట్ దగ్గర మంచి నీళ్ళు తీసుకుని ఇంటికి తిరిగి వస్తుండగా వెనుక నుండి అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఏపీ 29 ఏసి 6709 అనే నంబర్ గల కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రవీందర్ కు తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందినట్లు రవిందర్ బంధువులు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

కొంపల్లి మున్సిపాలిటీలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి. ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.

కుత్బుల్లాపూర్, ఆగస్టు 3 (నినాదం) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ సినీ ప్లానెట్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్వేతా శుభం అపార్ట్మెంట్స్" ముఖద్వారం ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం శుభసూచకంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కను నాటారు.
అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, మౌలిక వసతుల కల్పనలో కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు, తాగునీటి సదుపాయాలను కల్పించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, శ్వేతా శుభం సొసైటీ చైర్మన్ సృజన్ రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుమన్ గార్లపాటి, కోశాధికారి శివారెడ్డి మరియు డైరెక్టర్లు, అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.

అమరుల స్థూపం దగ్గర సిడి ఆవిష్కరణ

ఖమ్మం,ఆగస్టు03(నినాదం)': ప్రజాయుద్ధనౌక, భారత విప్లవోద్యమ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ గాయకుడు గద్దర్ అన్న రెండవ వర్ధంతి సందర్భంగా ప్రజా గాయకుడు పాగి వెంకన్న తన స్వీయ రచనలో " సూపర్ అన్న వ్యాధిలో ప్రజాయుద్ధనౌక గద్దర్ అన్న యాదిలో పాగి పాట " అనే పాటల సీడిని ఖమ్మం నడిబొడ్డున అమరవీరుల స్తూపం సాక్షిగా ఆవిష్కరించడం జరిగింది. ఈ పాటను పాటతో పాగి తన యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రజలందరూ తిలకించవచ్చని సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, బహుజన నాయకులు గొంతేటి వీరభద్రం అన్నారు.. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు లింగాల రవి కుమార్, ముత్తమాల ప్రసాద్, దేవి రెడ్డి విజయ్, దాసరి శ్రీను, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కాల్వకట్ల జాన్, పరకాల అజయ్, బొమ్మెర ముత్యం, యంగల కుమారి, వెంకట్ నకిరికంటి, తమ్మి రవి, నలగాటి సుధాకర్ రావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహారావు, గుడిపల్లి పుల్లారావు, డోలక్ నరేష్, బీరెల్లి రమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

మహేశ్వరం ఆగస్టు 3(నినాదం న్యూస్): ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు నాతో పాటు నాయకులతో కలిసి కేక్ కట్ చేయడం జరిగింది ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్ పర్వత్ రెడ్డి కేశవులు రాజేష్ రెడ్డి, నరసింహ, శ్రీనివాస్ రెడ్డి,జగన్ గౌడ్,రమేష్ గౌడ్, యాదయ్య వినోద్,కిషోర్ రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా స్నేహితుల దినోత్సవం

మిర్యాలగూడ, ఆగస్టు 3 (నినాదం)మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బ కలసి స్నేహితుల దినోత్సవ బ్యాండ్స్ కట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలు ఎమ్మెల్యే అన్ని బంధాల కంటే స్నేహభావం ఎంతో గొప్పదని ఆయన అన్నారు కు స్నేహితుల దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

కార్య శూరుడు పడాల అజయ్ గౌడ్....

సుల్తానాబాద్, ఆగస్టు 03(నినాదం): సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెంది న మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు, గర్రెపల్లి మాజీ సర్పంచ్ పడాల అజయ్ గౌడ్ ప్ర జల సంక్షేమం కోసం పరితపించే నాయకుడు. ని త్యం జనంతో మమేకమై ముందుకు సాగుతాడు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సుల్తానాబాద్ జెడ్పిటిసిగా నిలిచేందుకు ఆ యన సంసిద్ధంగా ఉన్నారు. ప్రజల కష్టనష్టాల్లో తోడుగా వారి కుటుం బాలకు అండగా నిలుస్తున్నాడు. మండలంలోని చిన్నకల్వల, ఐత రాజ్ పల్లి, నారాయణరావుపల్లి, గర్రెపల్లి, మంచిరామి, కనుకుల గ్రామాలతో పాటు మండలంలోని ప్రతి గ్రామం లో పేదింటి ఆడపడు చులకు అన్నగా అండగా నిలుస్తూ, మర ణించిన వారి దహన సంస్కారాలకు మానవత దృక్పథం తో ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ మనసున్న మ హారాజుగా నిలుస్తున్నాడు. ఐదేళ్లు గర్రెపల్లి గ్రామ సర్పంచ్ గా ప లు అభివృద్ధి కార్యక్రమాలు, సామా జిక సేవలుసేవలందించారు.రిజర్వేషన్ అనుకూ లిస్తేజనరల్ లోనైన బీసీ ముద్దుబిడ్డగా జెడ్పిటిసి పోటీ చేసి గెలుస్తాననిఆశాభావం వ్యక్తం చేస్తున్నా రు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతానని, ప్రజలు ఆశీర్వదిస్తే జెడ్పిటిసి గా మండల ప్రజలకు సేవలు అందిస్తానని వెల్లడించాడు.

ప్రజలతో మమేకమై ముందుకు సాగుతా....

మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా, గర్రెపల్లి సర్పంచ్ గా క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పని చేశానని, ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా జడ్పిటి సిగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. బీసీ సా మాజిక వర్గానికి చెందిన తనకు సంపూర్ణ మద్దతు ఉన్నదని, అన్ని వర్గాలను కలుపుకొని పోయి వారి సమస్యలను పరిష్కరించడంలో ముందు రుసలో ఉంటానని, ప్రజల ఆశీస్సులతోపాటు,దీవెనలు ఉండాలని ఆయన కోరుతున్నారు.

ప్రజా సంక్షేమం కోసం పరితపించే నాయకుడు....

ఐదేళ్లు యేండ్లు సర్పంచిగా ప్రజలతో మమేకమై పనిచేసిన అనుభవం....

జెడ్పిటిసిగా పోటీలో ఉంటా ఆశీర్వదించండి...

జెడ్పిటిసి ఆశవాహి అభ్యర్థి పడాల అజయ్ గౌడ్....

ముఖం చూపించాల్సిందే!

పాఠశాలల్లో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్ అటెండెన్స్..

ఉపాధ్యాయుల డుమ్మాలకు చెక్ పడినట్లే..

సమయపాలన పాటించేలా చర్యలు..

ఉపాధ్యాయుల వివరాలు యాప్‌లో నమోదు కొనసాగుతున్న రిజిస్ట్రేషన్..



కోదాడ,ఆగస్టు 3(నినాదం): ఉపాధ్యాయులు సమయపాలన పాటించాల్సిన అవసరం ఎం తైనా ఉంది. ఆలస్యంగా విధులకు హాజం వుతే సమస్యలు ఉత్పన్నమవుతాయి. బాధ్యతా యుతమైన ఉద్యోగులు, ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందాలంటే సమయపాలన పాటిం చాలి. పలుచోట్ల ఉపాధ్యాయులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఉపాధ్యా యులకు ముఖ హాజరు ను ప్రవేశపెట్టారు. విధులకు ఆలస్యంగా రాకుండా ఉండేందుకు దుమ్మా కొట్టకుండా ఉండేందుకు గాను ఫేస్ రికగ్నిషన్ ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈనెల 1 నుండి ప్రారంభం...

ప్రభుత్వము ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయు లకు ఫేస్ రికగ్నిషన్ కార్యక్రమాన్ని ఈనెల 1న ప్రారంభించారు. శనివారం కూడా ఉపాధ్యాయుల మొబైల్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేసి రిజిస్ట్రేషన్ పూర్తి చేయిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే పలు శాఖల్లో బయోమెట్రిక్ విధానము అమలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఉదయము కార్యాలయాలకు చేరుకోగానే బయోమెట్రిక్ వేయాలి. తిరిగి విధులను వెళ్లేటప్పుడు బయోమెట్రిక్ భాగంగా వేలిముద్రలు వేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పలు శాఖల్లో అమలు జరుగుతుం ది. ఈ క్రమంలోనే ఉపాధ్యాయులకు కూడా ఫేస్ రికగ్నిషన్ అమలు చేస్తున్నారు. ఉపాధ్యాయులు నేరుగా తమ సెల్ఫోన్లో ఆన్లైన్ విధానంలో హాజరు నమోదు చేసుకునేలా టీ జి ఎఫ్ ఆర్ ఎస్ పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించారు. ఈ విధానాన్ని ఈనెల 1న అమలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఉపాధ్యాయులు తమ వివరాలను యాప్ లో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. మొదటిరోజు సాంకేతిక సమస్యల కారణంగా ఉపాధ్యాయులంతా తమ వివరాలను నమోదు చేయడంలో ఇబ్బంది ఏర్పడడంతో శనివారము నమోదు చేశారు.

సమర్థవంతంగా మరింత పటిష్టంగా...

సూర్యాపేట జిల్లాలో 998 ప్రభుత్వ పాఠశా లలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా యాప్ లో తమ వివరాలను నమోదుచేసుకుంటున్నారు. విద్యాశాఖ ఈ విధానాన్ని సమర్థవంతంగా మరింత పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. వీరంతా తమ మొబైల్ ఫోన్లలో యాప్ డౌన్లోడ్ చేసుకుని ఉద్యోగ వివరాలతో రిజిస్టర్ చేసుకొని లాగిన్ కావాలి. యాప్ ఇన్స్టాలేషన్ సమయంలో కార్యాలయము పాఠశాల ఆవరణ లాంగిట్యూడ్ లాటిట్యూడ్ లను టెక్నీషియన్ అప్లోడ్ చేస్తారు. ఒక్కసారి లాగిన్ అయిన తర్వాత యాప్ ప్రతిరోజు వినియోగించవచ్చు. ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయానికి, పాఠశాలకు చేరుకోగానే యాప్ఓపెన్ చేసి క్లాక్ ఇన్ అనే ఆప్షన్ నొక్కితే సదరు ఉద్యోగి వచ్చిన సమయం ఆన్లైన్ లో సంబంధిత పర్యవేక్షణ అధికారికి చేరుతుంది. విధుల నిర్వహణ సమయము ముగిసిన తర్వాత వెళ్లేముందు క్లాక్ అవుట్ అనే ఆప్షన్ పై టచ్ చేస్తే ఉద్యోగి, ఉపాధ్యాయుడు కార్యాలయాన్ని, పాఠశాలను విడిచి వెళ్లే సమయాన్ని పనిగంటలను లెక్కించి తిరిగి సంబంధిత పర్యవేక్షణ అధికారి ఆన్లైన్లో చేరుతుంది. ఈ విధంగా ప్రతిరోజు ఉద్యోగులు ఉపాధ్యాయులు చేయాల్సి ఉంటుంది. లేని పక్షంలో విధులకు హాజరు కాలేదని తెలిపోతుంది.

విధులకు హాజరు కావడంలేదని విమర్శలు, ఆరోపణలు..

మెరుగైన, ఉత్తమ బోధనే లక్ష్యంగా ప్రభుత్వము ఈ విధానాన్ని అమలు చేస్తుంది. ఉపాధ్యాయులు పనిచేసే చోట నివాసం ఉండకుండా ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వచ్చి వెళ్తుంటారు. ఈ క్రమంలో కొంత ఆలస్యం అవుతుంది. సమయానికి విధులకు హాజరు కావడంలేదని విమర్శలు, ఆరోప ణలు వస్తున్నాయి.ఈ క్రమంలోనే సకాలంలో విధులకు హాజరయ్యేలా ముఖ హాజరు గుర్తింపు అమలు చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులంతా యాప్ లో తమ వివరాలను నమోదు చేసుకుం టున్నారు. విద్యాశాఖ ఈ విధానాన్ని సమర్థవంతంగా మరింత పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది.

తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ఉత్సవాలే బోనాలు : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : బోనాలంటే ఒకరోజు పండగ కాదు. నెల రోజులు నిర్వహించే సంప్రదాయ సంబరం. అట్టహాసంగా అమ్మవారిని పూజించే క్రతువు. పేద, ధనిక తారతమ్యాలు లేకుండా అందరూ కలిసి ధూంధాంగా జరిపే వేడుక. ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు, అనుకోని విపత్తుల నుంచి రక్షించమని గ్రామ దేవతలకు మొక్కుకుని బోనం సమర్పించడం ఆచారం. తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటే ఉత్సవాలే బోనాలు అని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శ్రావణ మాసం బోనాల పర్వదిన సందర్భంగా ఆదివారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఘనంగా బోనాల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ గౌడ్ ఎంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, నియోజకవర్గ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

నలుగురు వ్యక్తులపై కేసు నమోదు ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి...

దమ్మపేట, ఆగస్టు 3(నినాదం): బంగారం చోరీ కేసులో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి ఆదివారం రిమాండ్ కు తరలించినట్లు స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని మొద్దులగూడెం క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని విచారించగా కొమ్మనబోయిన సీతారాముల అనే వ్యక్తి ఇటీవల బాలరాజుగూడెంలో గ్రామంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో బంగారు ఆభరణాలు చోరీ చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో అట్టి బంగారాన్ని అమ్మెందుకు సత్తుపల్లి నుండి జంగారెడ్డిగూడెం వెళుతున్నట్లు నిందితులు విచారణలో తెలిపారు. బంగారం విలువ సుమారు 92 గ్రాములు ఉంటుందని అట్టి బంగారాన్ని నాలుగు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీన పరుచుకొని ఒక ఆటోను సీజ్ చేసి నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎస్సై సాయి కిషోర్ అని తెలిపారు. కేసులో ముఖ్య నిందితుడైన కొమ్మనబోయిన సీతారాములు పరారీలో ఉన్నడని, నిందితుడి కోసం విచారణ చర్యలు చేపట్టమని ఆయన తెలిపారు.

కెఎన్ఆర్ కాలనీలో అంగరంగ వైభవంగా బోనాల వేడుక

జవహర్ నగర్ ఆగస్టు 3 (నినాదం): బోనాల వేడుకలు, దైవభక్తికి, దార్శనిక శక్తికి నిదర్శనాలని అమ్మవారి దయ ఉంటేనే జవహర్ నగర్ తద్వారా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కెఎన్ఆర్ కాలనీ పోచమ్మ దేవాలయం ప్రధాన పూజారి రామకృష్ణ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలోని కెఎన్ఆర్ కాలనీలో అంగరంగ వైభోగంగా ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ప్రధాన పూజారి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించిన అనంతరం మాట్లాడుతూ పోచమ్మ తల్లి దయగల తల్లి అని అమ్మవారి దయవల్ల కాలనీతోపాటు జవహర్ నగర్ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. తల్లి దీవెనలతో కాలనీ ప్రజలే కాక కార్పొరేషన్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉం డాలని తెలిపారు. బోనాల పండుగ కెఎన్ఆర్ కాలనీలోని కమిటీ పెద్దల సహకారంతో భక్తి పూర్వకంగా బోనాల కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులు తమ మొక్కును తీర్చుకు న్నారు. పోతరాజుల విన్యాసాలతో అద్యంతం శివసత్తుల నృత్యాలతో భక్తి పూర్వకంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, కందుల శంకర్, పి రాజు గౌడ్, జర్నలిస్టు శ్రీని వాసులు, వెంకటేష్ గౌడ్, కరి గల్ల రాజు, మోహన్, యాదగిరి చారి, ఇదిగె చంద్రమౌళి, రమేష్ చారి, అబ్దుల్లా, వీరేష్, అశోక్ గుప్తా , సంద్రీ గోపాల్, పట్నాల చంద్రశేఖర్, ఉచ్చంతల రాములు, దుంపల రాములు, నవీన్, తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల జాతర

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ఆదివారం హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని గంగారం విలేజ్ లో గల శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్ లతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యంతో నియోజకవర్గంలోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయ్యేలా కృషి చేశానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారని తెలిపారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పద్మశాలి పదాధికారుల ప్రమాణ స్వీకారోత్సవం

హుజూర్ నగర్ ఆగస్టు 03 (నినాదం): హుజూర్ నగర్ పట్టణ కేంద్రంలోని పద్మశాలి కళ్యాణం మండపంలో పద్మశాలి సంఘం నూతన పదాధికారుల ప్రమాణస్వీకారం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బొడ్డు గోవిందరావు అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, టి పి సి సి జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా, పట్టణ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య మండల ఉపాధ్యక్షులు సమ్మెట సుబ్బారాజు పాలొన్నారు. పద్మశాలి సంఘ శిలాఫలకాన్ని తన్నీరు మల్లికార్జున రావు ఆవిష్కరించారు టిపిసిసి జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహాయ సహకారాలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని అన్నారు. పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవింద రావు ప్రమాణ స్వీకారోత్సవం దీకొండ లక్ష్మీనారాయణ కన్వీనర్ చేతుల మీదుగా జరిపించారు. మిగతా 20 మంది సభ్యులు ప్రధాన కార్యదర్శి గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్, ఉపాధ్య క్షులు దీకొండ వెంకటేశ్వర్లు, గుర్రం శ్రీను, కొండ రాజేంద్ర ప్రసాద్, కల్వకుంట్ల సైదులు, సంగిశెట్టి వెంకటేశ్వర్లు కార్యదర్శులు మరియు సహాయ కార్యదర్శి ప్రచార కార్యదర్శి పిండి పురోలు కోటేశ్వరరావు ,ల ప్రమాణ స్వీకారోత్సవం నూతన అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు చేతులమీదుగా జరిపించారు. కార్యక్రమంలో అఖిలభారత అన్నదాన మట్టపల్లి అధ్యక్షులు వీరమల్లు భవనిర్మాణ కమిటీ సభ్యులు మాజీ అధ్యక్షులు ముషం సత్యనారాయణ, మాజీ గ్రామపంచా యతీ వైస్ ప్రెసిడెంట్ కోలా మట్లయ్య, చిన్నం శ్రీను, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కుంట ఉపేంద్ర సైదులు, ఆర్కే తదితరులు పాల్గొ న్నారు. నూతనంగా ఎన్నికైన పట్టణ అధ్య క్షుడు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ సంఘంలోని కుల బంధువులందరూ వర్గ బేధం లేకుండా కలుపుకొని పోతూ అభివృద్ధి పథంలో నడపడానికి నా వంతు కృషి చేస్తూ ఉంటానని సంఘంలో ఏ విధమైన ఇబ్బందులు వచ్చినా ముందుండి సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పాల్గొనడం జరిగింది